ఆద్యంతాల మధ్య అతను

సింగరాజు రామచంద్రమూర్తి

'ఈ అమ్మాయికి ఎంత పొగరు' అనుకున్నాడు అతను. ఆమె సముద్రపు అలల్లా తుళ్ళుకు తుళ్ళుకు నవ్వుతోంది ఎందుకో ?

అందరికీ అలా యిలా తెల్లవారితే శంకరానికి భళ్ళున తెల్లవారింది. అక్కడికీ ఒంటిగంటకొకసారి, మూడు గంటలకొకసారి బయటికి పోయిచూశాడు తెల్లవారకపోయి ఉంటుందా అన్నఆశతో అల్లా కాకపోగా కన్ను పొడుచుకున్నా కానరానిచిమ్మచీకటి అతన్ని హడలకొట్టటంతో బిక్క వచ్చిపోయి మళ్ళీ మంచం చేరుకున్నాడు ఎప్పుడో సాయంత్రం ఆరున్నరకి పడిన చీకటి మరీ త్రొక్కి గాభయం ఛక్తి లేకుండా మళ్ళీ అదేస్థైము దాకా ఉండిపోవడం అతనికి నచ్చలేదు పోనీ మామూలురోజుల్లో అలాగే ఉండచ్చు కాని దాని దుంప తెగిపోనూ—ప్రాణంమీదికి వచ్చినంత పనయినా మారకపోతే ఎలా ? అతను మటుకు ఇన్ని రోజులు రాత్రికి కనీసం పద్దెనిమిది గంటలయినా ఉండాలిఅని వాదించినవాడే మరి ! కాని గత సాయంత్రంఅతని జీవితపథాన్నే మార్చేసింది

గత సాయంత్రందాకా అతనూ మామూలుమనిషే. రెండు పూటలా భోజనం, అన్నిసార్లు టిఫిన్, అంతకు రెట్టింపుసార్లు కాఫీ పుచ్చుకుంటూ అదే జీవిత పరమార్థమని, అలా జీవితాంతం గడిచిపోవడమే తన లక్ష్యమని భ్రమించినవాడే అటువంటిది ఒక శుభ క్షణాన

శంకరం వాళ్ళు ఉన్న ఇల్లు నాలుగు భాగాలుగాఉన్న పెద్ద మేడ అందులో ఒకానొక భాగం గతనెల్లాళ్ళుగా ఖాళీగా ఉంటోంది ఒకవారం క్రితం ఎవరో తాసీల్దారుగారు అది చూసి ఖాయపర్చుకున్నారని కర్ణాకర్ణిగా విన్న శంకరం సాయంత్రంపూట ఆయన మందీ మార్బలంతో దిగుతుంటే వెయ్యి ఏనుగుల బలం పుంజుకున్నాడు

ఆ మందీ మార్బలంతో అతగాడిని ఆకర్షించినది, బండిలోంచి తమలపాకులాంటి పాదానికి, చెప్పుకి అరవై డిగ్రీల కోణం ఉంచి అందంగా బయటికి చాచిన కాలు, ఆ వెంటనే అటువంటిదే మరొకటి, పాలనురగలాంటి పట్టుచీర, ఆపైన సన్నటి నడుము, వంపులు దిద్దుకున్న శరీరం, మెరమెరలాడే వెల్వెట్ జాకెట్టు, పచ్చటి మెడనిచుట్టుకుని సన్న జాజుల వెన్నెలను, అందంగా కొనతేలిన గడ్డం, దొండపండుల్లాంటి పెదిమలు, అందమయిన ముక్కు, రింగులకి అందాన్నిచ్చిన చెవులు, మీనాక్షి అనదగిన కండ్లు . బండిలోంచి దిగుతున్న ఆ అమ్మాయిని చూస్తూ నేకొయ్యబారిపోయాడు శంకరం ఒక క్షణంలో సగం సేపు కనులచివరనుండి అతన్ని చూసి "నాన్నా మరచెంబుఎక్కడ పెట్టావు?" అనడిగింది తాసీల్దారుగారిని "వీణ మీటినట్లుంది" అనుకున్నాడు శంకరంమనస్సులోనే

తండ్రి అందిచ్చిన మరచెంబు పుచ్చుకుని అడుగులో అడుగువేసుకుంటూ తమ భాగంవైపు కదిలిపోతున్న ఆ అమ్మాయిని చూస్తూ "హంసగమన" అని కూడా అనుకున్నాడు శంకరం

కాసేపు హడావుడిగా నలుగురి కంటా పడేట్టు తిరుగుదామనుకుని ఇంట్లోకి వెళ్ళి డ్రెస్సు మార్చుకుని, తలకాయ తీరు నచ్చక—నచ్చనిది తలకాయ కాదనీ, తలమీద ఉన్న జుట్టని గమనించ ప్రార్థన— ఆ ధ్యానంతో కుస్తీపట్టి బయట పడేంతలో కారుచీకట్లు కమ్ముకొచ్చాయి తనింత కష్టపడ్డానన్న జాలిమీద నయినా తాసీల్దారుగారమ్మాయి ఒక్కసారి బయటకు రాకపోతుందా అన్న ఆశతో బట్టలునలగకుండా తొమ్మిది దాకా కాంపౌండు గేటుదగ్గర తచ్చాడిన శంకరాన్ని నిరాశే వరించింది

"ఈ చీకటి ఒకటి నా ప్రాణానికి ! అయినాఏం కొంప ముంచుకుపోయిందని—ఇంకో గంటయాక పడకూడదూ ? నా తలకాయలా ఉంది ?"

అనుకున్నాడు విసుగ్గా శంకరం అంతలోనే ఆ తలకాయ గురించిన నగ్నసత్యం ఒకటి స్ఫురించింది అతనికి అది తనకి తల మాసిందని, తలమాసిన వాళ్లని అందమయిన అమ్మాయిలు ప్రేమించక పోగా కనీసం కన్నెత్తి అయినా చూడరని

"రేప్పొద్దున్న తెల్లవారగానే మొదటి పని అది, తలంటుకుని శుచి అయిన బట్టలు కట్టుకుని— అనుకుంటూ ఇంట్లోకి వెళ్లిపోయాడు అప్పటి ఆశాభంగాన్ని రేపటి ఆశగా మార్చుకుని

అక్కడా అక్కడా ఆకలయిన పిల్లకాకులు అరుస్తూంటే శంకరంకి మెలుకువ వచ్చేసి ఆపడాన నైకి లేసుకుని వీధినపడి మరో అరగంటకల్లా ఇంటికి చేరుకుని తలనిండా ఇంత నూనె పూసుకుని కుంకుడుకాయ రసం కలుపుకుని వంపుకింద చేరాడు

రాత్రి దిగిన తాసిల్దారుగారి అమ్మాయితో పరిచయం చేసుకుని, 'మీ అమ్మ లేకపోయినా ఆ లోపం రానివ్వకుండా చూసే బాధ్యత నాద' ని హామీ యిచ్చి ఏంలాంటి ఆ అమ్మడి అందాన్ని నెమరు వేసుకుంట వస్తున్న సావిత్రమ్మగారికి కొడుకు సత్ప్రవర్తన ఒక పట్టాన అర్థంకాలేదు తొమ్మిది గంటలకి గాని బష్ నోట్లో పెట్టని కులదీపకుడు ఇలా మంచి బాలుడిలా తలరుద్దుకుంటూ వుంటే కళ్ళ చెమ్మగిల్లాయి

"వెర్రినాగన్నా—తలంటుకుంటావని మాట మాత్రం అంటే వేడినీళ్ళ ఫెళ్లన కాచేదాన్ని దరా" అంటూ నురుగు పోద్దామని దగ్గరసా రాబోయింది

అది పసిగట్టిన శంకరం—అమ్మల సహాయం పేక్షించే కొడుకులని కాలేజి అమ్మాయిలు ప్రేమించరన్న సూక్తి గుర్తు చేసుకుని ఆమెని టకాయించాడు పోనీ నీళ్ళ పోద్దామంటే ందుకు కూడా ఒప్పుకోలేదు ఆవిడికి విసుగు ట్టి వెళ్లిపోయింది

పంపటం అయితే ఎంపేశాడు గాని అలవాటు ని పని అవటంవలన కళ్లలోకి నురుగు పోయి ళ్ళ మండి ఆపైన ఒళ్ళ మండి చెంబుడు ళ్ళ పోసుకుందామని హడావుడిగా చేతి కందినది చ్చుకోబోయాడు

"నూనెగిన్నె" అన్నది ఒక కోమలస్వరం—నెర డిన నేలమీద తొలకరించినట్టు

శంకరం మనసు గిజగిజలాడింది "వెదకపోయిన ా వెయ్యేళ్ళ వర్ధిల్లు" మనుకుంటూ మరో వు చేయి జావాడు

"కుంకుడురసం" అంది అదే స్వరం దూకిస్తున్న సెలయేరులా నవ్వు వినబడి గబుక్కున గిపోయింది

బుద్ధి తెలిసినప్పటినుండి తపస్సులోనే గడిపిన క్తుడికి దేవుడు ప్రత్యక్షమయినపుడు ' అతను ళ్ల తెరవలేకపోయినప్పటి పరిస్థితి ఎటువంటిది? కళ్ళ తెరవలేడు—తెరవకుండా ఉండలేడు సారి శంకరా ఉక్రోషం వచ్చింది అయినా ుచుకుని మరింత ఠంగారుగా చేతికందిన శాల్తీ ట్టుకోబోయాడు

"పెసర కుడితి" !

ఈసారి నవ్వు నాపుకున్న ప్రయత్నమేమీ కనబడలేదు కిలకిల, గలగల నవ్వేసింది

ఆద్యంతాలమధ్య అతను

శంకరంకి ఒళ్ళ మండిపోయింది చెట్టంత మగాడు కండ్లలో కుంకుడురసం, నూనె వగయిరా పడి నానాయాతనా పడుతుంటే సాయం చేయక పోగా చోద్యం చూస్తుంది—పైగా నవ్వుతుంది ఆఫ్టరాల్ ఆడపిల్ల !" అనుకుని మనస్సులోనే చడమడా తిట్టుకుని ఆ కోపంలోనే కళ్ళ తెరిచెయ్యబోయాడు

కనుబొమలని దేముడు పెట్టింది చెమట వగైరా జారి కంట్లో పడకుండానేగాని కుంకుడురసం వంటి వాటిముందు అవి తమ అశక్తత ప్రకటిస్తాయి

"బాబోయ్ !" అని గావుకేక పెట్టి కళ్ళ గట్టిగా మూసుకుని కూలబడిపోయాడు శంకరం ఆ క్షణంలోనే చల్లటినీళ్ళ అతని తలమీద

నేను హైస్కూలులో చదువుతున్నప్పుడు, క్లాసులో మా మాష్టరుగారు పాఠం చెబుతూ చెబుతూ కుర్రాళ్ళని "నన్ను చూసి నవ్వుతున్నారా ?" అన్నాడు.

"లేదుసార్ ! మిమ్మల్ని చూసి కాదు" అన్నారు కుర్రాళ్లు

"అయితే ఇంతనవ్వు తెప్పించేది ఇక్కడింకేముంది?" అని గర్జించాడు మా మాష్టరు.

జుం లీలావతి, (మచిలీపట్నం)

ఒక బిందెడుదాకా పడకపోతే ఏమయ్యేవాడో గాని నీళ్ళ పడ్డాయి కాబట్టి ఆ ప్రశ్న ఉత్పన్నంకాలేదు హడావుడిగా కళ్ళ నులుముకుని చూశాడు

కాళీ బిందెని పట్టుకుని పక్కన వున్న ఇంకో పంపు దగ్గరకు పోతూ ఒక్కసారి వెనక్కి చూసి సన్నగా నవ్విన అమ్మాయి కనబడింది అతనికి పంపుదగ్గర శంకరం తల్లి నిలబడిఉంది—"పోయకుండా ఉండాలిసింది పార్వతీ లేకపోతే ఇందాక నీళ్ళ పోస్తారా నాయనా అంటే బెట్టుచేశాడు నేను మర్చిపోయి ఆ చెంబు పట్టుకొచ్చేశాను" అంటోంది

బుద్ధిమంతురాలిలాగా చిన్నగా, వినయంగా నవ్వేసింది పార్వతి

"హు" అనుకున్నాడు శంకరం

శరీరానికి భోజనం చేయటం అవసరం కాబట్టి అది కాస్తా ముగించి వరండాలో కూర్చున్నాడు తరువాతి కార్యక్రమం గురించి బెంగపెట్టుకుంటూ

"అత్తయ్యగారూ !" అన్న పిలుపుతో జడత్వం వదిలి ఇహ లోకంలో పడ్డాడు శంకరం.

"రా పార్వతీ, నాన్నగారు ఆఫీసుకు వెళ్లారా ?" అంది సావిత్రమ్మగారు వంటింటో, ఆ అమ్మాయి కోసం పీట వేస్తూ

నాకు పీట ఎందుకండీ మీరు పని చేసుకుంటుంటే —నేను తరుగుతా విటివ్వండి నిమ్మకాయలు పూరగాయకా" అని కత్తిపీట ముందేసుకుని కూర్చుంది

వంటింటికి రెండు గదులు అవతల కూర్చున్న శంకరంకి తనూ అసింటా వెళ్లి వాళ్ళ ఇష్టాగోష్టి చర్చలో పాల్గొందామన్న సరదా కలిగింది కాని, తల్లి విషయం గుర్తుకొచ్చి సరదా చంపుకున్నాడు అతని కింకో అయిడియా వచ్చింది గబుక్కున లేచి వీధిలో గేటుదగ్గర ఏమీ తోచనట్టు తిరుగుతున్న ఒక కుర్రాడిని పట్టుకుని ఆమాటా ఈ మాటా చెప్పి వరండాలోకి లాక్కొచ్చాడు

"నాన్నగారు వెళ్ళి అప్పుడే గంటయింది మధ్యాహ్నం టిఫిన్ పంపించు అమ్మడూ రంగణ్ని పంపిస్తాను" అన్నారు ఏమయినా కొత్త టిఫిన్, చేయటం చెప్పండి అత్తయ్యగారూ" అంటోం పార్వతి

తనమీద అంత పెద్దరికం ఉంచినందుకు సావిత్రమ్మగారు ఉహు ఇదయిపోయి ఆ పిలుపు విని మురిసిపోతూ, "కాబేజి భాత్", అది చేయు విధము మీదా ఉపన్యసించసాగారు

మంచి విద్యార్థినిలాగా చేస్తున్నపని—నిమ్మకాయలు తరగటం—ఆపి గడ్డంకింద మణికట్టు పెట్టి వింటోంది పార్వతి

సరిగ్గా ఈ సన్నివేశం లోపల జరుగుతుంటే బయట శంకరం తను లాక్కొచ్చిన కుర్రాడితో తను చెప్పిన మాట లన్నిటిని జాగ్రత్తగా వినేట్ట్లు, అలా విన్నందుకు తనదగ్గర అర్ధరూపాయి పుచ్చుకునేట్ట్లు ఒప్పించి—

"ప్రభుత్వం ఈనాడు కళ్ళ తెరిచి దీనికి ఒక శాసనం పెట్టింది గాని నాలాంటివాళ్ళ ఏనాటి నుంచో దీన్ని గురించి తీవ్రంగా ఆలోచిస్తున్నారు అసలు నామట్టుకు నాకు దాన్ని పుచ్చుకోవడం ఇష్టంలేదు మన వ్యక్తిత్వాన్ని కోల్పోయినట్టే మన్ని మనం అమ్ముకున్నట్టే మనలో ఏమాత్రం ఆత్మగౌరవం ఉన్నా దాన్ని పుచ్చుకోకూడదు. దేన్నయితే "

'అది, దాన్ని, దీన్ని" అని దేన్ని గురించి అంటున్నాడో అంతుపట్టని కుర్రాడు బిక్కముఖం పెట్టి "అసలు మీరు మాట్లాడుతున్నది దేన్ని గురించి మాస్టారూ ?" అనడిగాడు

వంటింట్లోంచి కిలకిల నవ్వు వినబడి అది కొంచెం శృతిమించి దూకివచ్చి శంకరం మతి పోగొట్టింది. నీరయిపోయాడు

"ఎందుకమ్మాయ్ అలా నవ్వుతావు ?" అనడిగింది సావిత్రమ్మగారు "క్యాబేజి ఉడకేసి వార్చి" అని తనన్నదాంట్లో అంత పెద్ద విట్టు ఎక్కడ ఉన్నదా అని విస్తుపోతూ !

ఊగిపోతున్న సన్నజాజి తీగలా నవ్వుతున్న పార్వతి బలవంతాన ఆపుకుని "అదికా దత్తయ్యగారూ, ఒకసారి క్యాబేజి కూర చేద్దామని వాడేస్తే అందులో నీళ్ళలేక మొత్తం మాడిపోయింది అందుకని ఇక చెప్పండి !" అని వరండాకేసి వోరగా చూసి మళ్లీ నవ్వింది

కొంతవరకు కోలుకున్నా పూర్తిగా ఉత్సాహాన్ని పుంజుకోలేక పోయాడు శంకరం — "నాకు తెలుసోయ్ నీ కర్థంకాదని—అందుకనే నిన్ను పిలిచింది నీలో యింకా చైతన్యం కలగలేదు వరకట్నం అనేది మన సంఘానికి పెద్ద 'మెనేస్' వివాహ వ్యవస్థకి గొడ్డలిపెట్టు నా మట్టుకు నేను అందానికి ప్రాముఖ్యత నిస్తాను కాని కట్నం పుచ్చుకోను నువ్వూ పుచ్చుకోకు" అని ఇంకా ఆ వరసలో ఉపన్యసిద్దామనుకుంటుండగానే—

కుర్రాడు లేచి నిలబడి "మ్యాటినీకి టయిమయింది మాస్టారూ, మీ రిస్తానన్న అర్థరూపాయిచ్చేస్తే సినిమాకి వెడతాను" అన్నాడు సాధ్యమయినంత వినయంగా

వాడి వరస నచ్చకపోయినా ఈవాళ్టికి ఇది చాలులే అనుకుని దక్షిణ సమర్పించుకున్నాడు

"అక్కయ్యా, సినిమాకి వెడుతున్నా" అని అరిచాడు కుర్రాడు లోపల ఉన్న పార్వతి నుద్దేశించి

ప్రాణం ఎగిరిపోయింది శంకరంకి !

"మొన్ననే కదురా వెళ్ళింది—చదువూ సంధ్యా లేక అడ్డగాడిదలా తయారయావు ఫో ఫో!నే వొద్దంటే మట్టుకు ఆగుతావా" అని ఫక్కున నవ్వి, "అరగంట కష్టపడి సంపాయించుకున్నావ్" అంది తాజా బాణంగా !

వాడు పరుగెట్టుకెళ్ళిపోయాడు

"మీ తమ్ముడేం చదువుతున్నాడు పార్వతీ!" అనడిగింది సావిత్రమ్మగారు

"పోరుపోరం తప్పాడండీ వెధవకి వాడి చిన్నప్పుడే మా అమ్మ పోవడంతో బెంగెట్టుకుంటాడని గారాబంగా పెంచారు నాన్నగారు దాంతో ఇప్పుడు మేకయి కూర్చున్నాడు నేనంటే కూడా భయం లేదు ఎవరన్నా మంచివాళ్ళని చూసి ప్రయివేటు చెప్పిం~ ~ంది" అంది

~ ~ మంచి మావాడి దగ్గర కుదురుగా కూర్చున్నాడుగా—వాడినే చెప్పమంటాను వాడూ ఖాళీగానే ఉన్నాడు ప్రయివేటంటే డబ్బుకి కాదు సుమీ ! పొరుగువాళ్ళం ఆమాత్రం సాయం చేసుకో కూడదూ ? నీ కడుపు చల్లగా నాకు నిమ్మకాయలు తరిగిపెట్టావు పొద్దున్నుంచి బెంగెట్టుకున్నానంటే నమ్ము ! నాకు చేతిగోళ్ళు మంచివి కావు పులుపు, కారం తగులుతే మంటలెత్తిపోతుంది ఎవరింట్లో పడతావో గాని మీ అత్తగారు సుఖపడుతుంది" అంది మనస్సులోనే ఆశీర్వదించుకుంటూ

సిగ్గుతో బుగ్గలు ఎర్రపడ్డాయి పార్వతికి !

కోరని వరంలో వచ్చిన ఈ అవకాశం శంకరాన్ని బ్రహ్మానందపరిచింది "మొత్తానికి దేవతలు వగ్గైరా పాపం మంచివాళ్ళే సుమీ" అనుకున్నాడు కాని అతనికి నచ్చనిదల్లా ఆ అమ్మాయి ప్రవర్తన తమ్ముడికి పాఠాలు చెబుతున్నాడు కదా—తను ఒక్కసారి వచ్చి "ఏమండీ మా తమ్ముడు ఎందులో వెనకబడ్డాడు, ఎలా చదువుతున్నాడు—ఏదో మీ చేతుల్లో పెట్టాం కాబట్టే నాకెంతో ధైర్యంగా ఉంది" అనటాని మంచి చెడ్డా మాట్లాడకపోగా తనవంక రోజుకి రెండో మూడో వోరచూపులు తప్పించి సరిగా కన్నెత్తి చూడదు ! ఆ అమ్మాయి పెంకెతనం శంకరానికి బావుండలేదు అందుకే తనకి తెలిసిన ఆంజనేయులు దగ్గిరికి పరుగెత్తాడు.

ఆంజనేయులు పేరుమోసిన భగ్నప్రేమికుడు "అసలు ప్రేమ ఫలిస్తే థంజాలేదు భగ్నప్రేమలోనే ప్రేమ తత్వం బోధపడి వంట పడుతుంది" అన్నది అతని మోటో ! "నేను ప్రేమించి కోర్టింగు సాగిస్తున్న అమ్మాయి నన్ను ప్రేమించబోతోందని ముందుగా పసిగట్టితే వెంటనే ఆ అమ్మాయి పేరు చెరిపేసి మరో అమ్మడిపేరు రాసేవాడిని హృదయం మీద. అదేదో సినిమాలో నాగేశ్వరరావు అన్నట్టు "వివాహ ప్రేమనాశాయా" అంటాడు అంజనేయులు

"ఏడిశాడు పేరుకు తగ్గ రూపం" అంటూరు కిట్టనివాళ్ళు

అతని ప్రేమకేసులు విని సలహాలిచ్చి తృణం, సహాయం చేసి పణం పుచ్చుకుంటూ ఉంటాడు తన విషయం సవిస్తరంగా మనవి చేసుకుని "అదిరా "అదిరా సంగతి" అన్నాడు శంకరం

వినటమే తడవుగా "ఆ అమ్మాయి మీ అమ్మగారిని 'అత్తయ్యగారూ' అని పిలిచి అటుమంచి నరుక్కొస్తోంది కాబట్టే నువ్వుకూడా అపిల్ల—

"ఒరేయ్ ?"

"సారీ, ఆ అమ్మాయి అడుగుజాడల్లోనే నడవాలి "

"అంటే ?" అన్నాడు అంటే ఏమిటో అర్థం కాని శంకరం

చనువుగా జేబులో చేయిపెట్టి సిగరెట్టుపెట్టి, లైటరు తీసుకుని అంటించి తన జేబులో పడేసుకుని, పొగలోంచి లైట్‌గా నవ్వాడు ఆంజనేయులు

"అంటే నువ్వు వాళ్ళ నాన్నని మచ్చిక చేసుకోవాలి "

"ఆయనకు కూడా సిగరెట్టుపెట్టె, లైటరూ కొనియ్యాలా ?"

"చచ్చు విట్లు వేయకు ఆయన కనబడినప్పుడల్లా నమస్కార బాణాలతో ఉక్కిరిబిక్కిరి చేసెయ్ నీ వినయం, వందనం చూసి ముగ్ధుడయిపోయి—"

వీధిలోకి పరుగెత్తాడు శంకరం — ఆయన ఎప్పుడు కనబడతాడా, కార్యాచరణంలోకి దిగుదామా అని గేటుదాటి లోపల అడుగు పెట్టబోయిన శంకరంకి గోడలాంటి శాల్తీ ఒకటి తలకి తగలటంతో దిమ్మతిరిగిపోయింది 'అబ్బ' అని నుదురు పుచ్చుకుని తల పైకెత్తిన అతనికి అదే పరిస్థితిలో గేటు కటుపక్కన నిలబడిన తాసిల్దారుగారు కనబడ్డారు — కళ్ళజోడు సరిజేసుకొంటూ

అంత బాధలోనూ గబుక్కున చేతులు పైకెత్తి "నమస్కారమండి" అనేశాడు సవినయంగా

"ఏడవలేకపోయావు దృష్టి సరిగా ఆనదా ? కనబడినవాళ్ళ నందరినీ డీడిక్కులు కొట్టకపోతే కళ్ళజోడు కొనుక్కోరాదూ ?" అని కోపంగా అనేసి బయటికి వెళ్ళిపోయా రాయన

నీరయిపోయాడు శంకరం

శిష్యుడికి పాఠాలు హెూరాహెూరీగా సాగిపోతున్నాయి కనబడినప్పుడల్లా వాళ్ళ నాన్నగారికి నమస్కారాలు దంచేస్తున్నాడు కోర్టింగు పెళ్ళన సాగిపోతోంది—

ఒకరోజు ఆరుబయట వెన్నెట్లో కూర్చుని ఉన్నప్పుడు—

"మీ దగ్గర ప్రయివేటు వలన నాకు పాఠాలు రాకపోగా పోసుకోలు కబుర్లు ఎక్కువయాయిట!" అన్నాడు శిష్యుడు శంకరంతో

శంకరం కొయ్యబారిపోయాడు కాని అంతలోనే అది సత్యమేనన్న నగ్నసత్యం స్ఫురించి పుంజుకుని

" . మీాగుండె నిక్షేపంటావుంది మరి.. వాదో.. ?"

"జేన్ ఇంగ్రాటిట్యూడ్!" అన్నాడు "గిరీశం ఇటువంటి సన్నివేశం ఎదుర్కొన్నప్పుడు ఏమన్నాడో తెలుసా ? ఎందుకు తెలుస్తుంది" అసలు నాతో మాట్లాడటమే ఒక ఎడ్యుకేషనోయ్" అనేశాడు ఇవసలు మంచికి రోజులు కావోయ్—'దీస్ ఆర్ నాట్ ది డేస్ ' దాకా అనేసి అక్కడ 'ఆఫ్, ఫర్, టు' ఈ మూడింటిలో ఏది వాడాలో తేలక తికమకపడి తేలిగ్గా వినబడీ వినబడకుండా తేల్చేసి" సిన్సియారిటీ వైౖ బాయ్" అనేశాడు—వాక్యాన్ని పూర్తి చేయగలిగినందుకు ఉప్పొంగిపోతూ

కాసేపాగి "అనటం అంటే అనేశారు గాని ఇటువంటి ముక్కలు ఆ అన్నవాళ్ళు చెప్పగలరా నీకు—ఇంతకీ ఎవరూ ఆమాట అంట ?" అనడిగాడు

"మా అక్కయ్యండీ" అన్నాడు శిష్యుడు సవినయంగా

గొంతులో తీయటి వెలక్కాయ పడింది శంకరానికి—

"అక్కయ్య మీ అక్కయ్య యు మీన్ మీ సిస్టర్ ఏదీ—మీ అక్కయ్య ."

"అదుగోనండి మా అక్కయ్య" అన్నాడు కుర్రాడు మాస్టారిని మధ్యలోనే ఆపకపోతే డేంజరని గ్రహించి.

కుర్రాడు చూపించిన వైపు చూశాడు శంకరం ఇరుగు పొరుగు పిల్లల్ని పోగేసి వెన్నెట్లో మంచం మీద తన చుట్టూ కూర్చోబెట్టుకుని కథ చెప్పే పోజులో ఉంది పార్వతి అతన్ని ఒకసారి వోరగా చూసి ఫక్కున నవ్వుతామని సరదా పడుతున్న పెదిమల్ని వారించే ఉద్దేశంతో కింది పెదవిని మునిపంటితో నొక్కిపట్టింది.

పౌరుషం విజృంభించింది శంకరానికి—"తీయవోయ్ సైన్సు పుస్తకం" అన్నాడు నిర్లక్ష్యంగా అమ్మడివైపు చూస్తూ

ఉన్నవాటిలో సైన్సు బుక్కు ఏదో తెలియక, తెలిసినవాటిలో ఎటూ తేల్చుకోలేక చేతికందింది అయివుంటుందన్న నమ్మకంతో ఒకటి తీసి ఇచ్చాడు శంకరంకి

గబుక్కున తెరిచి ఒక్కసారి చూసి మళ్లీ మూసేసి "టూకీగా పాఠం చెబుతాను విని తరువాత చదివి అనుమానాలు ఉంటే అడుగు" అని హెచ్చరించి ప్రారంభించాడు శంకరం అమ్మాయి వైపు చూస్తూ

" అప్పుడు ఆ బలిచక్రవర్తి వామనుడి వేషం వేసుకుని కృష్ణుడి దగ్గరకు వచ్చి మూడడుగుల నేల కావాలన్నాడు "

"అదికాదు మాస్టారూ " ఏదో చెప్పబోయిన శిష్యుడిని కోపంతో వారించాడు శంకరం

"పాఠం మధ్యలో అడ్డంవేస్తే 'ఫ్లో' పోతుంది అప్పుడేమయింది ఆ, మూడడుగుల నేల కావాలన్నాడు ఆల్‌రైట్ తీసుకోమన్నాడు కృష్ణుడు దాంతోటి బలిచక్రవర్తి ఏంచేశాడు—"

"మాస్టారూ" అరవబోయాడు కుర్రాడు

అంతకన్న బిగ్గరగా "నోరుముయ్" అని పార్వతి వంక చూస్తూ "ఏంచేశాడంటే ఒక పాదంతో ఆకాశాన్ని, మరో పాదంతో నేలని ఆక్రమించి" మూడవది ఎక్కడ పెట్టనుంటావు?" అని అడిగాడు అందుకు కృష్ణుడు "మహాప్రభూ! నా తలమీద పెట్టండి" అన్నాడు దాంతోటి మూడవ అడుగు కృష్ణుడి తలమీద పెట్టి అతన్ని పాతాళంలోకి అణిచేశాడు బలిచక్రవర్తి" అంటూ పూర్తిచేసి 'హమ్మయ్యా' అనుకునేంతలో .

ఉప్పెనలా నవ్వు వినబడింది సముద్రపు అల అలా తల్చుకు తల్చుకు నవ్వుతోంది, పార్వతి చుట్టూ ఉన్న పిల్లలకి 'అక్కయ్య' ఎందుకు నవ్వుతోందో తెలియకపోయినా ఆమెను చూసి నవ్వటం మొదలెట్టారు

శంకరంకి ఒళ్ళు మండిపోయింది "చెప్పకపోతే చెప్పలేదంటుంది—చెపుతే ఇలా నవ్వుతుంది ఈ అమ్మాయికి ఎంత పొగరు" అనుకుంటూ శిష్యుడి వైపు తిరిగాడు ఎంత పొగరో చెప్పేద్దామని

వాడూ నవ్వుతున్నాడు !

"అదికాదు మాస్టారూ, పాతాళంలోకి తొక్కేసింది కృష్ణమూర్తిని కాదండీ ! బలిచక్రవర్తిని వామనరూపంలో ఉన్న విష్ణుమూర్తి !" అన్నాడు బలవంతాన నవ్వు నాపుకుంటూ

టీచర్:- 'జగమెరిగిన బ్రాహ్మణునకు జందె మేలా?' అంటే ఏమిటిరా?

గోపీ:- బ్రాహ్మణునకు జందె ముంటుందని జగమెరుగును ... అందుచే బ్రాహ్మణునకు జందె మనవసరమని భావము సార్!

—అవధానుల అన్నాజీరావ్.
(విశాఖపట్నం)

శంకరం తప్పు తెలుసుకుని అవమాన భారంతో కృంగిపోయాడు

"మతులు సరిగా లేనప్పుడు కథలు చెప్పమని ఎవరు ఏడిచారో !" అని జనాంతికంగా అని మళ్లీ నవ్వసాగింది పార్వతి.

'కథ' అనే మాట వినేప్పటికి పిల్లలకి హుషారొచ్చింది. "ఏమన్నా కథ చెప్పక్కయ్యా" అని అంతా గోల చేయసాగారు బలవంతాన నవ్వు ఆపుకున్న పార్వతి వోరగా 'గురువుగారి' వంక చూస్తూ ప్రారంభించింది

" అప్పుడు ఏడు చేపలూ వేటకి వెళ్లి "

పరధ్యానంగా కథ వింటున్న శంకరం ఒళ్ళంతా చెవులు చేసుకుని వినసాగాడు

" వెతికి వెతికి సాయంత్రానికి ఏడు రాజకుమారుల్ని చంపాయి "

ఫెళ్ళున నవ్వాడు శంకరం !

తెల్లబోయింది పార్వతి !

"నవ్వవోయ్ శిష్యా—పాపలా ఇస్తాను" అనివాడితో సహా విరగబడి నవ్వసాగాడు

పార్వతికి చర్రున కోపం వచ్చేసింది "ఏదో ఆడపిల్లలు కథలు చెప్పుకుంటుంటే రౌడీలాగా "

"అదికా దక్కయ్యా, వేటకి వెళ్ళింది చేపలు కాదు రాజకుమారులు ! చంపింది చేపలని !" సరిచేస్తూ చెప్పచూపింది ఒక చిన్నపిల్ల

పార్వతి నిలువునా సిగ్గుపడి పోయింది

"మతులు సరిగా లేనప్పుడు కథలు చెప్పమని ఎవ డేడిచారో ?" అన్నాడు శంకరం

అవమానం కోపంగా మారి ముఖం ఎర్రపడగా, ముక్కుపుటాలు అదరగా "హు" అని హుంకరించి ముందుకు పడబోయిన జడని తీవ్రంగా మందలించి వెనక్కి పంపి విసురుగా ఇంట్లోకి వెళ్ళిపోయింది పార్వతి

పిల్లలు తెల్లబోయారు

తన ప్రేమగాథ ఇలా అంతులేని సీరియల్ కథలా సాగిపోవటం మహా బాధగా ఉంది శంకరానికి అటుచూస్తే తాసిల్దారుగారు తను నమస్కారం పెట్టినప్పుడల్లా ఏదో దొంగని చూసినట్టు చూస్తాడు ఇటు అమ్మాయి కథలు చెప్పుకున్న రాత్రి నుంచి తన కంటికి కనబడినా ఇంకా కోపం పోనట్టే చూస్తోంది ఈ పరిస్థితుల దృష్ట్యా అతనికి మతిపోయినట్లయి ఆంజనేయులుని వెంటేసుకుని హోటలుకి బయలుదేరాడు

స్వీటుని విలాసంగా తింటూ మిత్రుడి గోడు విన్నాడు ఆంజనేయులు

"ఒక్క వారం లోపల ఎటోఅటు తేలకపోతే నే బ్రతకలేను గురూ !" అన్నాడు శంకరం ఆఖరి మాటగా కారం ప్లేటుని అతని ముందుకి తోసి

కాఫీ పూర్తయాక కిళ్లీ బుగ్గన తాటించి సిగరెట్టు వెలిగిస్తూ "వారంలోపల నిన్నొక ఇంటివాడిని చేసే బాధ్యత నాది" అని అభయముద్ర పట్టా డాంజనేయులు

కొండ ఎక్కినంత పనయింది శంకరానికి ఎనిమిదవ రోజున పార్వతితో కలిసి ఏ సినిమాకి వెడితే బాగుంటుందా అని తీవ్రంగా ఆలోచిస్తున్నాడు

"ఎల్లుండి సముద్ర స్నానాల రోజు—ఆరోజు మనం కృష్ణలో స్నానానికి వెడుతున్నాం మీ శిష్యుడ్ని వాడి స్నేహితులతో సహా వచ్చి రేవులో మన్ని కలుసుకోమను" అన్నాడు ఆంజనేయులు

"కలుసుకుంటే ?"

"తరువాతది కృష్ణాతీరం సెట్టింగ్‌మీద చూడుడు" అని నవ్వాడు ఆంజనేయులు

అతని ప్లాను ప్రకారం జరగవలసిన కార్యక్రమ మిది

రేవులో కలుసుకున్న శిష్యుడ్ని వాడి స్నేహితులతో సహా తమతో అంటే ఆంజనేయులు అండ్ శంకరంలతో కొంచెం అసింటా జనం రద్దీ అట్టే లేని రేవులోకి తీసుకువెళ్లడం శిష్యుడ్ని తమతోపాటు స్నానానికి దింపి లోతుగా ఉన్న ప్రదేశానికి తీసుకుపోయి అతనికాలు జారేట్టు చేసి రెండు మూడు గుటకలు వేయనిచ్చి శంకరంద్వారా అతన్ని రక్షించడం ఈ కార్యక్రమం యావత్తూ ఆంజనేయులు అతని మిత్రులు మరో ఇద్దరు పర్యవేక్షించేట్టు !

ఈ అయిడియా అతని సొంతం. 'అన్యథా శరణం నాస్తి' అనుకున్న కేసుల్లో వాడదామని అట్టే పెట్టుకున్నాడు "ఏమిటి దీనివలన లాభం?

అని ఎవరయినా అడుగుతే దానికి జవాబు కూడా అతని దగ్గర రెడీగా ఉంది "శిష్యుడు వాళ్ల నాన్నకు ఏకైక పుత్రుడు అతి గారాబంగా పెరి గాడు కాబట్టి గాబరా, ప్రాణభయం ఎక్కువ అలాంటివాడు ఒక్క గుక్కెడు నీళ్ళు తాగినా తన ప్రాణం పోయిందంటే నమ్మేస్తాడు. కాబట్టి వాడిని రక్షించి వాడి ద్వారా 'ప్రాణదాతగా' వాళ్ల యింట్లో ప్రవేశం సంపాయించి, వాళ్ల నాన్న గారితో పరిచయం సంపాయించటం, ఆయన అభిమానాన్ని చూరగొనటం, ఆయన ఇంటి అల్లుడవటం !

ప్లాను మట్టుకు బేషుగ్గా ఉంది గాని అది జరగటంలోనే కొద్ది తేడా లొచ్చాయి శిష్యుడు మునిగిపోతున్నాడన్న ఖంగారులో శంకరం కూడా కాలుజారి రెండు గుక్కలు నీళ్ళు తాగేశాడు దాంతో ఆంజనేయులు ఇద్దరి జుట్లూ పట్టుకుని ఇవతలికి లాక్కొచ్చి గుర్రబ్బండి మాట్లాడి అందులో కూలేశాడు దారిలో మట్టుకు కుర్రా డికి చెప్పాడు "నువ్వు మునిగిపోతుంటే మీ మాస్టారు తన ప్రాణానికి తెగించి నిన్ను రక్షిం చాడు ఆ రక్షించటంలో వాడు కూడా కొట్టుకు పోబోయాడు కాని మంచి బలశాలి కావటాన నిలదొక్కుకున్నాడు" అని.

కుర్రాడి హృదయమంతా మాస్టారి పట్ల కృత జ్ఞతతో నిండిపోయింది "మిమ్మల్ని గురించి ముందు మా నాన్నగారికి చెప్పి నా ప్రాణం రక్షించారని చెప్పాలి నేరుగా మా ఇంటికి రండి మాస్టారూ" అంటూ ఏడుపు మొదలెట్టాడు

శంకరం నీరసంగా నవ్వి 'సరే'నని ఆంజనేయు లుతో మట్టుకు "నువ్వు చేసిన పనేమీ బావుండ లేదురా ఎంత డేంజరు, ఎంత అపాయం ?" అంటూ గుండెలు బాదుకున్నాడు చాటుగా

"డేంజరంటే అపాయం అని మాకు తెలుసు గాని నువ్వు నోరుమూసుకో" అని హెచ్చరించి ఇంటి దగ్గర దింపాడు

ఇంట్లో అడుగు పెట్టగానే "నాన్నోయ్, శంకరంగారు నన్ను చావకుండా బతికించారు నాన్నా" అంటూ గావుకేకలతో, ఏడుపుతో జరిగినదంతా చెప్పాడు

తాసిల్దారుగారు కూడా కాసేపు ఏడ్చి శంక రాన్ని కావలించుకుని, అతని ఋణం ఈ జన్మకి తీర్చుకోలేనని హామీ యిచ్చి "అమ్మాయ్ పార్వతీ, నాలుగు కప్పులు కాఫీ పట్టుకురామ్మా" అనరిచాడు

"సినిమా ఆఖరి రీలులో ఉందిరా అబ్బీ" అని హెచ్చరించాడు ఆంజనేయులు

ట్రేలో కాఫీలతో ప్రవేశించిన పార్వతికి తండ్రి జరిగినదంతా చెప్పి "ఈయనే మన గోపిగాడిని రక్షించింది" అన్నాడు

కాఫీలు తాపీగా బల్లమీద పెడుతూ

"మన ఇంటి పక్కవాళ్లబ్బాయి ఈయనే— గోపికి మాస్టారు" అంది పార్వతి

"అలాగుటోయ్, అయితే మా సుబ్బారావు కొడుకునందూ ఒక్క మాటలో ! భలేవాడివే, దణ్ణాలు పెడుతుంటే ఏదో ఉద్యోగం కోసం వస్తున్నా వనుకున్నాను, నుమీ ఇన్నాళ్లు" అని ఫెళ్లున నవ్వి కాఫీ గబగబ తాగేసి "ఇది మీ ఇల్లు లాగానే భావించవోయ్ శంకరం. మరి నే వస్తా పార్టీ ఒకటుంది" అని వాళ్ల దగ్గర శలవు తీసు కుని వెళ్లిపోయా రాయన

పరిస్థితి గ్రహించి ఆంజనేయులు గోపీని మార్నింగ్ షోకి వెడదాం రమ్మని బయటికి లాక్కుపోయాడు

శంకరం ఖంగారు పడిపోయాడు !

"అయితే పాపం మిమ్మల్ని, మా తమ్ముడిని కూడా నీళ్లలోంచి బయటకు లాగాడుటగా ఆయన" అంది నవ్వుని ఆపుకుంటూ పార్వతి

ఒకమనిషి వీధిలో నిలబడి, దారినిపోయే ఒక మనిషితో 'అయ్యా! మీరు వెళ్లి ఈ యింటిలో తనభర్తను తిట్టున్న స్త్రీని శాంతపు చెయ్యండి. మీకు పుణ్యముంటుంది." అన్నాడు. అందుకు రెండవవాడు "ఆమె ఎవరు?" అని అడిగాడు.

మొదటివాడు:-ఆమె నా భార్య.

మంథా వంకటసుబ్బారావు(అమలాపురం)

* * *

భర్త భార్యతో:-ఏమే మీ నాన్న ఏదో దానము చేస్తు న్నట్లుందే.

భార్య:-"మానాన్న యిట్టే ఉపయోగము లేని వస్తువు లన్ని యితరుల నెత్తిన కట్టివేస్తా డండి.

భర్త:-అవును నాతలకుగూడ ఒకటి కట్టాడు లే.

జి. భాస్కర్ (పాస్నేరి)

తెల్లబోయాడు శంకరం—"ఎవరు చెప్పారు?" అన్నాడు

"అహ ఎవరూ చెప్పలే దనుకోండి, మీ వాలకం చూసి వూహించాను ఇప్పుడు మీ సమాధానం బట్టి నిర్ధారణ అయిపోయింది. మీకు ఈత రాదా?' అని పమిటచెంగు అడ్డుపెట్టుకుంది

మాట్లాడలేదు శంకరం

"ఎందుకు ఇన్ని అవస్థలు పడుతున్నారు ? మా తమ్ముడు నిజంగా నీళ్లలో పడ్డాడా ?"

శంకరాన్ని నిస్పృహ ఆవరించింది తన ప్రయ త్నాలన్నీ వ్యర్థం ఈ అమ్మాయి బయటికి ఎంత నాజూగ్గా కనపడుతుందో హృదయం అంత కఠినం. తోటి మానవుడిని చూసి కరగదు ఎటూ తన జీవితం వ్యర్థం—తెగింపుకు వచ్చేశాడు

"అవును మీ తమ్ముడు నీళ్లలో పడలేదు మా ఆంజనేయులే రెండు గుక్కలు వేయించి నన్నూ, వాడిని కలిపి బయటికి లాగాడు కాని భగ వంతుడి సాక్షిగా నీడు చేయబోయే పని నాకు తెలియదు మావాడికి గూడా దురూహ లేదు" అనే శాడు ఆవేశంగా

"మరెందు కింత నాటకం ?" మాటిగా, చిలి పిగా అడిగింది పార్వతి

"మీ ఇంటిలోకి ప్రవేశం కోసం చేయించాడు!"

తనకి కావలసిన సమాధానం ఇంకా రాలేదు పార్వతికి—"అయితే మీరెందుకు చేశారు ?"

"నీకోసం, నీ హృదయంలో స్థానం కోసం ప్రయ త్నించాను కాని అది పొందలేకపోయాను"

"నన్నే నేరుగా అడగలేకపోయారూ ?" అంది జాలిగా.

ఆశ ముప్పిరికొన్నది శంకరాన్ని !

"అడిగితే ?"

సిగ్గుతో తల వంచుకుంది పార్వతి రాగరంజిత మయిన ఆమె బుగ్గలు చూసి గాలిలో తేలి పోయాడు శంకరం ఆమె ముందు ప్రేమికుడి పోజులో మోకాలుదండా లేసి ఆమె కుడిచేయి పట్టుకుని తన హృదయంమీద పెట్టుకున్నాడు—

"దాని స్పందన విను—అది ఏమంటోందో ? జీవనదిలాంటి నీ మనసుకు ప్రేమ అనే నాగార్జున సాగర్ డామ్ కట్టి పల్నాటిసీమలా ఎండి బీటలు వారిపోతున్న నా హృదయసీమను పండించవూ ?" అన్నాడు

ఫకాలున నవ్వేసింది పార్వతి ముత్యాలు తలమీద పడ్డాయేమో నన్నట్టుగా తల తడుముకున్నాడు.

"డాం కట్టాలంటే కృష్ణవేణికి ఇష్టమే కాని గవర్నమెంటువారు ఒప్పుకో నక్కరలా ?" అంది కళ్ళు పెద్దవి చేస్తూ

"అయితే అప్లికేషను పెట్టుకోనా ?" హుషా రుగా అడిగాడు

"మీరేం పెట్టనక్కరలా ! మానాన్న, మీనాన్న ఒకప్పుడు క్లాసుమేట్సు, దూరపు బంధువులుట విన్న ప్రారంభమయ్యాయి సంభాషణలు"

గభాలున లేచి నిలబడ్డాడు

"ఏమిటీ ?" అని సంతోషంతో ఒక్క అరుపు అరిచాడు

"మీ నాన్నగారు రష్యాలాగా మొండి పట్టుదల పట్టకుండా ఉంటే ఈవాళ్ల సాయంత్రం ఎగ్రి మెంటుమీద సంతకాలు జరుగుతాయి" అంది నవ్వుతూ అతనివంక చూసి

"ఇల సాటిలేని అదృష్టవంతు డీ శంకరం" అంటూ ఆమెని చేతులతో చుట్టేయబోయాడు.

"నో, నో, ఇంకొద్ది రోజులదాకా—సారీ !" నాజూగ్గా, అందంగా వెనక్కి తోసేసింది అతన్ని పార్వతి

ఈ కథంతా చదివి "ఆ, ఉట్టి ఫార్ములా కథలా ఉంది" అనుకుంటున్నారా మీరు ?"

భలేవారే, ఫార్ములా కథేనండీ ఇది ! ★